VISALAANDHRA, VIJAYAWADA, Phone 376 ఉదయం * Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 280 | విజయవాడ 12-1-1966 బుధవారం | 4 పేజీలు 10 పై

శ్రద్ధాంజలి
కీ॥ శే॥ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి
★
దేవినేని రంగారావు
శ్రీ విజయదుర్గా డీసెల్ ఇండస్ట్రీస్
ఆంధ్రాబ్యాంకు బిల్డింగ్స్, గవర్నరుపేట, విజయవాడ – 2
డీసెల్ ఇంజన్లనంపులు, పవర్ కార్బురేటర్స్, ఆటోగుదంలేని పాలిషర్స్ రీకండిషన్ చేయువారు.

గుణము పొడుపు
లక్షలాదులు నుపయోగించు
సాధారణము పాకెట్టు తీపు ఉమ్ము
సంజీవ్ గోదు పండ్రపొడి
1.0.L.బ్రోషధయుక్తమైనది: పండ్లసంకటములను అణచును
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
ఆర్థ్రమంత్రిక్ నరముల బలవృద్ధి టానిక్
ఖుజూరా ఆరోగ్యమును వృద్ధిపరచును
బ్రంగామలక తైలము
సారస్వతమంత్రి: యువైటెడ్ కళ్ళ సరకు సదరాసు। హైదరాబాద్, విజయవాడ బంబాయి।9

మా స్టాకిస్టులుగా నుండుటకు మిక్కిలిమేనా?

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అస్తమయం

తాష్కంట్ సభ జయప్రదమైన పిదప హృద్రోగంచే హఠాత్తుగా కన్నుమూత

రష్యా ప్రత్యేక విమానంలో భౌతికకాయం ఢిల్లీకి కొనిరాక: అంత్యక్రియల్లో పాల్గొనడానికి సోవియట్ ప్రధాని కోసిగిన్ రాక

విజయవాడ, జనవరి 11

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి హఠాత్తుగా గుండెపోటుతో నేటి అర్ధరాత్రి తాష్కంట్ కాలమానం ప్రకారం 1-30 గంటలకు నిర్యాణం చెందారన్న విషాదవార్తను తెలుపడానికి విచారిస్తున్నాము. చరిత్రాత్మకమైన తాష్కంట్ శిఖరాగ్రసభ జయప్రదమైనదన్న శుభవార్త వచ్చిన కొన్ని గంటలకే ఈ దుర్వార్త విని ఆసేతుహిమాచలం దిగ్భ్రాంతిచెంది విచార సముద్రంలో మునిగిపోయింది.

ప్రధాని శాస్త్రి భౌతికకాయాన్ని నేడు ప్రత్యేక విమానంలో తాష్కంట్‌నుంచి ఢిల్లీకి తీసుకొచ్చారు. భారత రాజధానిలో జరిగే అంత్యక్రియలలో పాల్గొనడానికి సోవియట్ ప్రధాని కొసిగిన్ తాష్కంట్‌నుంచి నేడు ఢిల్లీ చేరారు.

తాష్కంట్‌నుంచి శ్రీ శాస్త్రి మరణవార్త టెలిఫోనులో ఢిల్లీకిచేరగానే, రాష్ట్రపతి రాధాకృష్ణ ప్రధాన మంత్రి నివాసానికివెళ్ళి, శ్రీమతి లలితాశాస్త్రికిసంతాప సానుభూతులను తెలియజేశారు.

1964 లో శ్రీ లాల్ బహదూర్‌ను తిరిగి కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకొనగానే శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ 'నాపనిని నీవు పూర్తి చేయవలసివుంటుందని అప్పుచెప్పారు. ఆ బాధ్యతను శ్రీ శాస్త్రి తన తుది శ్వాసవదిలేవరకు నిర్వహిస్తూనే, నిర్యాణం చెందారు.

తాష్కంట్ ప్రకటనపై సంతకంచేసిన తరువాత సోవియట్ ప్రధానిచేసిన విందులో పాల్గొనే సమయంలో శ్రీ శాస్త్రి ఉల్లాసంగానే, ఉన్నారు.

ప్రధాని శాస్త్రి మృతదేహాన్ని ఒక ప్రత్యేక సోవియట్ విమానంలో నేటి సాయంత్రం 2.31 గంటలకు ఢిల్లీ పాలం విమానాశ్రయానికి తీసుకొని వచ్చారు.

భారత ప్రధాని అకస్మికంగా అస్తమించారన్న వార్త తెలియగానే సోవియట్ ఉద్యోగులు, స్వతంత్రం వారు పడకలమీద నుంచి లేచి భారత ప్రధానికు నివాళులిత్తారు.

భారత ప్రధాని ఈ వార్తను ఇతర పలికర్తలందరూ ఉన్న తాష్కంట్ హోటల్‌కు ఫోను చేశారు. "భారతప్రధాని అస్తమించారు. వెంటనే ఇచటకు రండి" అని తెలియచేశారు.

శ్రీ శాస్త్రి అకస్మిక మృతిగురించి సోవియట్ ప్రధాని కొసిగిన్‌కు వెంటనే తెలియచేశారు. ఈ విషాదవార్త తెలిసినకొన్ని క్షణాలలో ఆయన భారత ప్రధాని ఇచటకు వచ్చారు.

సోవియట్ ప్రధాని కొసిగిన్ దుఃఖితులై తలవంచుకొని ఈ వార్తను భారత ప్రధానికి టేబిల్‌ద్వారా వంపుతున్న సమయంలో ఆక్కడే నిలబడి ఉన్నారు.

గత సోమవారం ఇక్కడకు వచ్చినది లగాయతు చాలా వత్తిడితో కూడిన కార్యక్రమాలను శ్రీ శాస్త్రి నిర్వహించారు. అధ్యక్షులు అయూబ్‌తోను, కొసిగిన్‌తోను కలిసి పలు విభిన్నాగ సమావేశాలలో పాల్గొన్నారు. ఆది వారంరాత్రికొసిగిన్‌తో సంభాషణలుజరిపారు. ఈ సమావేశంలోనే తాష్కంట్ సంయుక్త ప్రకటన గురించి నిర్ణయం జరిగింది.

ఎడతెరిపిలేని కార్యక్రమాలను శ్రీ శాస్త్రి ఈ విధంగా నిర్వహించి నప్పటికీ ఆయన అలసట కనబడలేదు.

సోమవారం సాయంత్రం ఆయన చాలా వరకు చిరునవ్వు నవ్వుతూ అధ్యక్షులు అయూబ్‌తోకలిసి ఉజ్బెక్ రాజధాని నగరంలో తాష్కంట్ ప్రజలను సంతోషం చేశారు.

తాష్కంట్ సమావేశం ముగిసింది. శ్రీ అయూబ్‌ల గౌరవార్థం ప్రధాని కొసిగిన్ విందుచేశారు. తరువాత 10 గంటలకు శ్రీ శాస్త్రి తన అవసరమున్నచ్చి తాను ఒక్కరే రాత్రి భోజనం చేశారు. 11 గంటలనుండి గం॥ 1.20 వరకు శ్రీ శాస్త్రి అంత్యక్రియలు శాంతివనం వద్ద జరుగుతాయి.

ప్రభుత్వ కార్యాలయాలు రెండు రోజుల వరకు, నేడూ రేపూ మూసివేస్తారు.

12 రోజులపాటు శోకదినాలుగా ప్రభుత్వం ప్రకటించింది. ఈరోజుల్లో వినోద కార్యక్రమాలన్నీ రద్దుచేయబడ్డాయి.

ప్రభుత్వ భవనాలపైన ఇతర కార్యా

(మిగతా 2 వ పేజీలో)

నందా జోహార్లు

న్యూఢిల్లీ, జనవరి 11

నేటి ఉదయం ప్రధాన మంత్రి శ్రీ నందా ప్రధాని శాస్త్రికి జోహార్లర్పిస్తూ మన ప్రధాని ఆకస్మికంగా తాష్కంట్ ఒప్పందాన్ని మనసంతా గౌరవించి, అంగీకరించి, దృఢ నిశ్చయంతో అడుగు జరపాలని అన్నారు.

శ్రీ నందా దేశప్రజలను ఉద్దేశించి రేడియో ప్రసంగం కావించారు.

"మన దేశ సాంప్రదాయాని కనుగుణంగా" మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూల మరణం చూపెట్టిపోయిన మార్గంలోనే యీ తాష్కంట్ ఒప్పందం రూపొందించబడివుంది.

శ్రీ శాస్త్రికి జోహార్లర్పిస్తూ, శ్రీ శాస్త్రిని పోగొట్టుకొన్న తరవాత మా విషాద సముద్రంలో మునిగిపోయింది. వ్యక్తిగతంగా నేను ఈ తీవ్ర ఆఘాతానికి సిద్ధపడ్డ మయ్యాను. భారత జాతి సుశీలసంకోచం, సహనశీలతతోను సామాన్యమానవుని అభివృద్ధితోను శ్రీ శాస్త్రి తన యావజ్జీవితమంతా పాటుపడి కన్నుమూశారు. ఆ లక్ష్యాల పాలనకు మన జీవితాలను వెచ్చిద్దాం. ఇదే ఆయన స్మృత్యర్థం మనం చెప్పగలిగే ఉత్తమోత్తమమైన జోహార్లు అని శ్రీ నందా అన్నారు.

శ్రీ శాస్త్రి మరణవార్త భారతప్రజలకు శోకతప్త హృదయులు చేసింది. వార్తవారికి యావత్ ప్రపంచం విషాదసముద్రంలో మునిగిపోయింది.

శ్రీమతి లలితాశాస్త్రి, శాస్త్రి కుటుంబ సభ్యులకు మా హృదయ పూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాము" అని ఆయన అన్నారు.

అఖిలపక్ష సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 11

ప్రధాని శాస్త్రి మరణానికి సంతాపం ప్రకటించేందుకు నేటి సాయంత్రం అఖిలపక్ష, పార్లమెంటు సభ్యుల సమావేశాన్ని పార్లమెంటరీ కాంగ్రెస్‌పార్టీ ఏర్పాటు చేస్తున్నది.



కొసిగిన్ ఢిల్లికి రాక

న్యూఢిల్లీ, జనవరి 11

లాల్ బహదూర్ శాస్త్రి అంత్యక్రియలలో పాల్గొనటానికి సోవియట్ ప్రధాని అలెక్సి కొసిగిన్ నేటి మధ్యాహ్నం ఢిల్లీ చేరుకున్నారు.

కొసిగిన్‌తోపాటు సోవియట్ డిప్యూటీ విదేశాంగ మంత్రి, మరో కొందరున్నతాధికారులు ఢిల్లీ వచ్చారు. ఢిల్లీలోని రష్యా రాయబారి బెనిడిక్టోవ్ కూడా వీరితో వున్నారు.

ఉజ్బెకిస్తాన్ రిపబ్లిక్ అధ్యక్షులూ సదాచార నివేదనలోవారుకూడా కొసిగిన్ వెంటవచ్చారు. తాష్కంట్‌నుండి ప్రధానిశాస్త్రి భౌతిక దేహాన్ని కొనివచ్చిన విమానంలోనే ఢిల్లీ చేరుకున్నారు.

కొసిగిన్‌వచ్చిన కొంచె విమానాలతో అప్పటి స్థాయి ప్రధానికూడా ఢిల్లీ చేరుకున్నారు.

శాస్త్రి వాతోలిపిన తరువాత సంభాషణలో భారత-సోవియట్ ప్రజల ప్రేమ గురించి సుదీర్ఘంగా మాట్లాడారు." అని కొసిగిన్ పత్రికల వారికి చెప్పారు.

వచ్చిన కొందినేనటికి అంటే సాయంత్రం 5 గంటలకు కొసిగిన్ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను రాష్ట్రపతి భవన్‌లో కలుసుకున్నారు.

మౌంట్‌బాటెన్ రాక

లండన్, జనవరి 11

బ్రిటిష్‌రాణి తరపున బర్మామంది ఎర్ల్ మౌంట్‌బాటెన్‌ను శాస్త్రి అంత్యక్రియలలో పాల్గొనుటకు బ్రిటన్ పంపుతోంది.

ప్రియతమ నాయకునికి లక్షలాది భారత ప్రజల జోహార్లు

పాలం విమానాశ్రయంలో రాష్ట్రపతి రాధాకృష్ణ తదితర ప్రముఖుల శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, జనవరి 11

ప్రియ తమ నాయకుని కోల్పోయిన లక్షలాది భారత ప్రజలు అశ్రు నయనాలతో ప్రధాని శాస్త్రి మృతదేహాన్ని నేడిక్కడ సందర్శించి, జోహార్లు అర్పించారు.

పాలం విమానాశ్రయంనుండి శాస్త్రి భౌతిక దేహాన్ని సైనిక శకటం మీదవుంచి, జనపథ్‌లోని ఆయన నివాస గృహానికి తీసుకువెళ్ళారు. విమానాశ్రయంనుండి, ఆయన నివాస గృహంవరకు దారికిరువైపులా లక్షలాది ప్రజలు విషణ్ణ వదనాలతో చేతులుజోడించి మోడ్చి ప్రధాని శాస్త్రికి జోహార్లర్పించారు.

శాస్త్రి భౌతికకాయాన్ని ప్రజలు సందర్శించడానికి వీలుగా రేపు సుమారు 12 వ తేదీ 10½ గంటలవరకు ఆయన నివాస గృహంలో అట్టిపెడతారు.

సర్దార్ వల్లభాయి పటేల్ కూడ తిరిగి వచ్చిన జనం రద్దీ చాలా ఎక్కువగా వుంది. ప్రధాని భౌతికదేహాన్ని గొనిపోతున్న శకటం మీదకు కొందరు పూలగుత్తులను విసిరారు.

శాస్త్రి భౌతికదేహాన్ని పాలం విమానాశ్రయంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్, కేంద్రమంత్రులు, దౌత్య అధికారులు, పార్లమెంటు సభ్యులు అందుకున్నారు.

శాస్త్రి భౌతిక దేహాన్ని కొనివచ్చిన సోవియట్ విమానం మధ్యాహ్నంగం॥ 2.31 నిముషాలకు పాలం విమానాశ్రయంలో దిగింది. ఈ విమానం పాకిస్తాన్‌మీదుగా ఢిల్లీ చేరుకున్నది.

పాలం విమానాశ్రయంలోకి ప్రజల ప్రవేశాన్ని నిషేధించినా వేలాది ప్రజలు విమానాశ్రయం చుట్టూ గుమిగూశారు. చుట్టుపక్కల వారు మేడలపైన చెట్లమీద వేలాది ప్రజలు నిలబడ్డారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో పాటు విమానాశ్రయానికి వచ్చిన వారిలో కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు అశోక్ మెహతా, జమ్మూకాశ్మీర్ గవర్నర్ కరణ్‌సింగ్, టి. టి. కృష్ణమాచారి, వాషింగ్‌టన్‌లోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ తదితరులున్నారు.

విమానం ఆగటంతోటే, రాష్ట్రపతి ప్రభృతులు పుష్పగుచ్ఛాలతో ఏమంత వదనాలతో, విమానం వైపు నడిచారు.

విమానం నుండి, విదేశాంగ వ్యవహారాల మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ముందు దిగారు. ఆయన నల్లటి దుస్తులలో వున్నారు. ఆయన వెనుక రక్షణ మంత్రి చవాన్. మిగతా భారత ప్రతినిధివర్గ సభ్యులు విమానం నుండి అశ్రునయనాలతో దిగారు.

తర్వాత వైమానిక దళానికిచెందిన అధికారులు శాస్త్రి భౌతికకాయాన్ని దింపడానికి విమానంలోకి ప్రవేశించారు.

తండ్రి మరణానికి విలపిస్తున్న శాస్త్రి తనయుడు శ్రీ హరికిషన్‌ను చవాన్ విమానంలోకి నడిపించుకు తీసుకువెళ్ళారు. తండ్రి మరణానికి శోకిస్తూ హరికిషన్ విమానంలో అడుగుపెట్టారు.

త్రివర్ణ పతాకాన్ని కప్పిన శాస్త్రి కాయాన్ని ఇబ్బాషన్, విమానంనుండి దింపుతు తన విమానాశ్రయం చుట్టూ వున్న వేలాది ప్రజలకు కదలుతెచ్చుచు వెళ్ళారు. కొందరు బిగ్గరగా రోదించారు.

మేజర్ హరిసింగ్ నాయకత్వాన వివిధ దళాలకు చెందిన 100 మంది సైనికులు విదాసూచకంగా అయుధాలు కిందపెట్టి జోహార్లు అర్పించారు.

వైమానిక, నౌకా కార్యాలయాల అధికారులు ప్రధానశవవాహనంలో వచ్చేసరికి, శాస్త్రిభౌతిక కాయాన్ని సైనిక శకటం మీదకు చేర్చారు.

ఈ శకటం మీదనే నెహ్రూ అంతిమ యాత్ర జరిగింది.

తర్వాత ఆ సైనిక శకటం జనపథ్ వైపు జయఘోషలేసింది. ఆ శకటం జనఘోషలేసే ముందు విమానాశ్రయానికి వచ్చిన ముఖ్యులు శాస్త్రి దేహంపైన పుష్పగుచ్ఛాలను వుంచారు.

శాస్త్రి వదనం చాలా ప్రశాంతంగా వుంది. ఆయన తలపై గాంధి టోపీవుంది.

మధ్యాహ్నం 3 గంటలకు సైనిక శకటం విమానాశ్రయం నుండి జనఘోషలేసింది. పాలం విమానాశ్రయం నుండి శాస్త్రి నివాస గృహం వరకు 12 మైళ్ళ పొడవు దారివెంట లక్షలాది ప్రజలు తలలు వంచి తమ ప్రియతమ నాయకునికి శ్రద్ధాంజలి ఘటించారు.

శాస్త్రి భౌతికదేహంతో సైనిక శకటం సాయంత్రం 4 గంటల 10 నిముషాలకు జనపథ్ చేరింది.

శాస్త్రి వృద్ధమాత వరండాలోని కుర్చీలో కూర్చుని వుండగా, శ్రీమతి లలితా శాస్త్రి ఎడతెగని శోకపర చెక్కిళ్ళు నిమిరి దుఃఖసముద్రంలో మునిగిపోయారు.

శాస్త్రి సోదరి సుందరీదేవి భౌతికకాయం వెంట నిలబడివున్నారు. వీరిలో హృదయ విదారకంగా రోదిస్తున్నారు.

తర్వాత శాస్త్రి భౌతికకాయాన్ని నివాస గృహంలోని ఒక గదిలోకి తీసుకువెళ్ళారు.

పిడుగుపాటు విషాద వార్త

విన్నంతనే మూర్ఛిల్లిన శ్రీమతి లలితాశాస్త్రి: మరణవార్తను నమ్మజాలని మాతృమూర్తి

న్యూఢిల్లీ, జనవరి 11

శ్రీ శాస్త్రి మరణవార్త మొట్టమొదట తాష్కంట్ నుండి ప్రధాని అధికార నివాసం 'జనపథ్ నెం. 10' కు రేడియో టెలిఫోను ద్వారా చేరింది. విమానంలో వార్త విన్న శ్రీ శాస్త్రి కుటుంబ సభ్యులు నిశ్చేష్టులై నిర్విణ్ణులయ్యారు.

అంధకారమయం గం. 1.15 ప్రాంతాల్లో శ్రీ శాస్త్రి సన్నిధి ప్రమాదకరంగా వున్నదంటూ ఒక వార్త వచ్చింది.

కొద్ది నిముషాల అనంతరం శ్రీ శాస్త్రి జ్యేష్ఠ పుత్రుడు శ్రీ హరికిషన్ తాష్కంట్‌ను 'కంటాక్ట్' చేసేందుకు ప్రయత్నించాడు. అంతలో మరికొద్దిసేపటికి శ్రీ శాస్త్రి కన్నుమూసిన వార్త పిడుగుపాటులా చేరింది.

అర్ధరాత్రికి కుడుగా ప్రధాని శాస్త్రి, సహధర్మచారిణి లలితా శాస్త్రికోసం, కుమారుడు హరికిషన్‌తోను పోనులో మాట్లాడినారు. తాను క్షేమంగా ఉన్నానని, బుధవారం నాడు కాబూల్ నుండి తిరిగి ఢిల్లీకి వస్తానని ఫోనులో శ్రీ శాస్త్రి తన కుటుంబ సభ్యులతో చెప్పారు. ఢిల్లీలోని వార్తాపత్రికలను కాబూల్ ఎలావచ్చిందో కూడా కోరారు.

సమావేశం మూర్తీభవించిన శ్రీమతి లలితాశాస్త్రి తన చిత్తరువు ఓపలేక పోతున్నారు.

(మిగతా 4 వ పేజీలో)

సర్వత్రా సంతాపం

ప్రపంచాధ్యక్షులు కోసిగిన్‌కు సందేశం

"శాంతిని బలపరచేందుకు, అంతర్జాతీయ సహకారాన్ని అభివృద్ధిపరచేందుకు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మహత్తర సేవ చేశారు. సోవియట్ యూనియన్‌కు మహత్తర మిత్రుడిగా సోవియట్ ప్రజలు కలకాలమూ గుర్తుంచుకొంటారు." అని పోలండ్ అధ్యక్షుడు నికోలాయ్ పోడ్గోర్నీ, ప్రధాని అలెక్సి కొసిగిన్‌కు రాష్ట్రపతి రాధాకృష్ణకు ప్రధాని నందాకు పంపిన సందేశంలో తెలియజేశారు.

గొప్ప రాజనీతిజ్ఞుడైన శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అకాలమరణవార్త విని సోవియట్ ప్రజలు దిగ్భ్రాంతులయ్యారు.

మహాత్మాగాంధీ మరియు జవహర్‌లాల్ నెహ్రూల నాయకత్వాన శ్రీ శాస్త్రి నిస్వార్థమైన సేవలు చేసి, సోవియట్ ప్రజల మనస్సులలో స్థానం సంపాదించుకొన్నారు. శాంతి, స్వాతంత్ర్యపరిరక్షణ ఆనందకరం భారతప్రజల సేవలో భారత రాష్ట్రాంగాన్ని పెంపొందించేందుకు ఆయన సర్వశక్తులూ వినియోగించారు."

టిటో సందేశం

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు పంపిన సంతాప సందేశంలో యిలా పేర్కొన్నారు:

"శాస్త్రి మరణం వ్యక్తిగతంగా నాకేగాక, మా యుగోస్లావియా ప్రజలందరికీ నష్టకరం. భారత ప్రజలు, ప్రపంచప్రశాంతి శత్రువులు చిత్త శుద్ధిగల శాంతిమోక్షం, ముఖ్యంగా మూడో ప్రపంచ ఒక మంచి మిత్రుని కోల్పోయింది.

వ్యక్తిగతంగా శాస్త్రి మరణం నాకు చాలా నష్టం. ఆయన నన్ను ఎల్లప్పుడూ ఉన్న ప్రేమాభిమానాలతో ఆదరించేవి."

పోప్ పాల్ సంతాపం

శాస్త్రి మరణవార్త విన్న పోప్‌పాల్ తన

(మిగతా 3 వ పేజీలో)

ప్రజల కళ్లలో మెదులుతున్న ప్రధాని శాస్త్రి స్మృతులు, దృశ్యాలు

విశాలాంధ్ర

జోహార్లు

తాష్కంట్ శిఖరాగ్ర సభ జయప్రద మైనందుకు భారత ప్రజల కంట వెలువికిన ఆనంద బాష్పాల తడి ఆరకముందే ప్రధానిశాస్త్రి అస్తమించారన్న పిడుగులాంటివార్త వారిని దుఃఖ సముద్రంలో ముంచివేసింది.

భారత పాకిస్తాన్ లమధ్య 18 సంవత్సరాలుగా రాజుకొంటూ బగ్గుమని నాల్కలుచాచిన ద్వేషాగ్నిజ్వాలలను ఆర్పివేసి, ఉభయ దేశ ప్రజలమధ్య సుహృద్భావ సంబంధాలు నెలకొల్పుతానికి భారతప్రధానిగా లాల్‌బహదూర్ శాస్త్రి చేసిన అమోఘకృషి ఫలించిన కొన్నిగంటలలో అయన శాశ్వతంగా కన్నుమూయడం మన దురదృష్టం.

చరిత్రాత్మకమైన తాష్కంట్ ప్రకటనను అమలు జరపడానికే కాక, భారత పాకిస్తాన్ విభేదాల సమస్యల పరిష్కారానికి తద్వారా భారత ఉపఖండంలో శాశ్వత శాంతి స్థాపనకు తన శక్తి యుక్తుల నన్నిటినీ వినియోగిస్తారన్న భారత ప్రజల ఆశలు ఫలింపకమున్నే లాల్‌బహదూర్ శాస్త్రి మనల్ని విడిచిపోయారు.

స్వతంత్ర భారతావనికి అంతర్జాతీయరంగంలో గౌరవ ప్రతిష్ఠలు పెంపొందించిన శాంతి అభివృద్ధికార్యాలను కొనసాగించడానికి శ్రీ శాస్త్రి సముచిత కృషిచేశారు. ఈ విధానాలకు విజయగీతిక అనదగిన తాష్కంట్ ప్రకటన చూపిన మార్గంలో దేశాన్ని ముందుకు తీసుకొనిపోవడానికి త్రికరణశుద్ధిగా పూనుకోవటమే ఆయనకు మనం ఘటించగల శ్రద్ధాంజలి.

"భారత పాకిస్తాన్ యుద్ధంలో మన సర్వశక్తులూ ఒడ్డి పోరాడాము. ఇప్పుడు శాంతి కోసం మన సర్వశక్తులూ ఒడ్డి పోరాడాలి" అని శ్రీ శాస్త్రి చనిపోయేందుకు కొన్ని గంటలకు ముందు రక్షణమంత్రి చవాన్‌తో అన్న మాటలే అయన దేశానికిచ్చిన సందేశంగా భావిస్తున్నాము. ఈ సందేశం ప్రతి భారతీయునికి శిరోధార్యం.

శ్రీ శాస్త్రి లేని లోటు ఆయన కుటుంబానిదే కాదు: యావద్భారత జాతిది. ఆయన కుటుంబ సభ్యులకందరికీ మా హృదయ పూర్వక సంతాపం తెలియజేస్తున్నాము.

లాల్‌బహదూర్ శాస్త్రికి ఇవే మా జోహారులు!

తాష్కెంట్ సోవియట్ ప్రధాని కోసిగిన్, పాక్ అధ్యక్షులు అయూబ్‌తో శ్రీ శాస్త్రి

మానవాళి అశ్రుతర్పణం, సంతాప ప్రకటనలు

(1 పేజీ తరువాయి)

యాలపైన వదాకాలు అవనతంచేసి ఉంచుతాయి.

నేడూ రేపూ ప్రభుత్వ పెంపు దినాలుగా ప్రకటించి జరపటంచేత, పారిశ్రామిక కార్మికులకు, దినసరికార్మికులకు జీతంతోపాటే పెంపు దినాలుగా పరిగణించుదురు.

ప్రధాని శాస్త్రి నివాసగృహానికి ఢిల్లీలోని పట్టణప్రాంతాలనుండి వేలాది రానారంభించారు.

మృతదేహం ఢిల్లీకి తరలింపు

అంత్యక్రియలకు కోసిగిన్ హాజరు

తాష్కంట్, జనవరి 11

ఈరోజు ఉదయం భారతీయ కాలమానం ప్రకారం 9 గంటలకు ప్రధాని శాస్త్రి మృతదేహాన్ని ఒక ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తీసుకొనివెళ్తున్నారు.

అంత్యక్రియల్లో పాల్గొనేందుకు సోవియట్ ప్రధాని కోసిగిన్ గూడా 12.30 గంటలకు ఢిల్లీ బయలుదేరుతున్నారు.

శ్రీ శాస్త్రి మృతదేహం వెంట, తాష్కంట్ శిఖరాగ్రసభకు ఆతిథ్యం యిచ్చిన ఉజ్బెక్ రిపబ్లిక్ ప్రధాని యున్సూవ్ ఢిల్లీ వస్తున్నారు.

కోసిగిన్ జోహార్లు

"భారత ప్రజలకు సంభవించిన ఈ మహా విషాదంలో సోవియట్ ప్రజలమైనమేమూ పాలుపంచుకుంటున్నాం. ఆయన గొప్ప రాజకీయ వేత్త, గొప్పమిత్రుడు. గొప్పరాజకీయ దక్షతతో గడ్డిన వాడు. శాంతి కోసం, భారత పాక్ మైత్రికోసం ఆయన కాయకష్టాలూ కృషి చేశారు" అని సోవియట్ ప్రధాని భారతరాష్ట్రపతికి పంపిన సంతాప సందేశంలో చెప్పారు.

తాష్కంట్‌లో యేర్పాట్లు

శ్రీ శాస్త్రి మృతదేహాన్ని భారతీయ ప్రత్యేక పతాకతో కప్పి, పుష్పగుచ్ఛాలు అమర్చిన అంతిమ శయ్యపైన వుంచారు. ప్రస్తుతానికి ఆయన శవం తాష్కంట్ రాజధానిలో ప్రధాన ప్రభుత్వ కార్యాలయానికి చేరువలో వున్న ఉజ్బెక్ రిపబ్లిక్ కమ్యూనిస్టు పార్టీ కమిటీ రాష్ట్రపతి భవనంలో వుంచివున్నారు.

తదుపరి దానిని ఒక శకటపు శకటంమీద వుంచి 25 కిలోమీటరుల దూరంలో వున్న తాష్కంట్ విమానాశ్రయానికి తీసుకొని వెళ్లారు.

విమానంలోకి ఎక్కించే ముందు 21 పారి శబ్దాల చేస్తూ, అంతిమ సైనిక వందనం అర్పించబడుతుంది.

అయూబ్ విషణత

పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ శ్రీ శాస్త్రి మృతి వార్త విన గానే విషణ్ణ హృదయులయ్యారు. భారత ప్రధానికి తమ గాఢ సంతాపం తెలిపారు.

"శాంతి సాధన కోసం కృషిచేస్తూనే శ్రీ శాస్త్రి మరణించారు." అని అయూబ్ అన్నారు.

ఆయన వెంటనే టెలిఫోనులగానే వచ్చి శాస్త్రి మృతదేహాన్ని చూచారు. ఆయనకు తోడు అర్పించారు.

భార్యతో చివరిసారి ఫోన్ సంభాషణ

న్యూఢిల్లీ, జనవరి 11

ప్రధాని శాస్త్రి ఇంతకాలం గడిచిపోతారని ఆయన భార్య శ్రీమతి లలితాశాస్త్రి, తదితర కుటుంబ సభ్యులు ఆయనతో ఫోన్‌లో మాట్లాడినప్పుడు భావించనేలేదు. రాత్రి 11.30 గంటల సమయంలో టెలిఫోన్ సరిగా పని చేయనందున, ఆమె తన భర్తతో కొద్ది విషయాలపుడు ఎక్కువసేపు మాట్లాడలేక పోయారు.

ఆయన అస్వస్థుడు పడుకోడానికి సిద్ధంగా వున్నారు. నేటి ఉదయం తాష్కంట్ నుండి బయలుదేరి ఢిల్లీ వస్తున్నాననిమాత్రం ఆమెకు శాస్త్రి ఫోనులో చెప్పారు.

అమెరికా అధ్యక్షుని సంతాపం

వాషింగ్టన్, జనవరి 10

భారత ప్రధాని శ్రీ శాస్త్రి మరణం విదారకరం. కార్యదక్షుడు కోటానుకోట్ల మానవజాతి ఆశలకు పెద్ద దెబ్బ" అని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ అన్నారు.

"శాస్త్రిలేని లోకంలో చిన్నబోతోంది. ఆయన పదవినధిష్ఠించి 19 మాసాలే అయింది. ఆ అల్పకాలంలో ప్రధాని జవహర్‌లాల్ అనంతరం తగిన మనిషి అధికారానికి వచ్చి రావించాడు"

భారత ప్రధాని శాస్త్రిని చూడకపోయే పద లేదని జాన్సన్ విదాయిస్తున్నట్లు అమెరికా ప్రభుత్వాధికారి ఒకరు తెలిపారు.

రెండు రోజులాంపాటు అధ్యక్షునితో సంప్రదించిన శ్రీ శాస్త్రి ఫిబ్రవరి 1న అమెరికా వెళ్ళవలసి వున్నారు.

'విశాలాంధ్ర' సంతాపం

విజయవాడ, జనవరి 11

స్థానిక విశాలాంధ్ర దిన పత్రిక, స్వతంత్ర ఆంధ్ర పబ్లిషింగ్ హౌస్ విశాలాంధ్ర ప్రచురణాలయంలో పనిచేస్తున్న కార్యకర్తలు యీరోజు ఉదయం 7.30 గంటలకు సంతాపసభ జరిపారు. ఒక తీర్మానం ఆమోదించారు.

"తాష్కంట్ సభ పాదించిన పరిణామాన్ని కార్యరూపం ధరించకపోయిన తరుణంలో శ్రీ శాస్త్రి మృతి, దేశానికి తీరనిష్టం" అని వారు ప్రధానికి పంపిన సంతాప సందేశంలో పరిచయజేశారు. శ్రీమతి శాస్త్రికి, వారి కుటుంబ సభ్యులకు, తమ సానుభూతిని తెలిపారు.

ఈ సమావేశంలో కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి, శ్రీ జె. యస్. ఆర్, ఆంజనేయ శాస్త్రి, శ్రీ తాపీ మోహనరావు, శ్రీ గుడివాడ సుబ్బారావు గారలు మాట్లాడారు.

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి సంతాపం

శ్రీ శాస్త్రి ఆకస్మిక మృతికి గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి తన గాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ఒక ప్రకటన చేసింది.

గుంటూరు పట్టణ కమ్యూనిస్టు సమితి సంతాప ప్రకటన

ప్రధాని శాస్త్రి ఆకస్మిక మృతివల్ల గుంటూరుపట్టణ కమ్యూనిస్టు సమితి సంతాపం తెలియజేస్తూ ఒక ప్రకటన జేసింది.

కృష్ణమీనన్ సంతాపం

న్యూఢిల్లీ, జనవరి 11

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ప్రధాని శాస్త్రి భవనానికి వెళ్ళి శ్రీమతి లలితా శాస్త్రిని పరామర్శించారు. నేడు తెలవారుజామున ఆమెను పరామర్శించిన వారిలో రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్, ఉన్నారు.

నాగార్జున సాగర్‌ను దర్శిస్తున్న ప్రధాని శాస్త్రి

ఇటీవలనే శ్రీ శాస్త్రికి ఆంధ్రజాతి స్వాగతమిచ్చిన దృశ్యం

బిరాన ప్రధాని కార్యదర్శి ఉథాంట్‌తో శ్రీ శాస్త్రి

'ప్రపంచానికే సంతాపకరం'

ఉథాంట్ సానుభూతి

న్యూయార్కు, జనవరి 11

"భారత ప్రధాని శ్రీ శాస్త్రి మరణానికి యావత్ప్రపంచం విచారిస్తోంది" అని బిరాన ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అన్నారు.

"భారతదేశం ఒక్కటేకాదు, అనియాయే కాదు, ఆయన మరణం ప్రపంచానికే సంతాపకరం" అన్నారు ఆయన.

"అడుగుజాడల్లో బిరాన పూర్తిగా భరిస్తూంది. పాకిస్తాన్‌తో భారత్ సంబంధాలు బెడిసిపోయిన ఇటీవలి కాలంలో దానిని సరిచక్కరించే ప్రయత్నంలో ఆయన తన నంప్రతింపులు జరిపారు. సోవియట్ అనియా వారిగా, ఒక మంచి స్నేహితుడుగా ఆయన మరణం నాకు చాలా విచారకరం అయింది."

భారత ప్రభుత్వానికి ఎలిజబెత్‌రాణి హార్దిక సానుభూతి

లండన్, జనవరి 10

భారత ప్రధాని శ్రీ శాస్త్రి మరణ వార్త సాంత్రింగ్ హోటల్‌లోవున్న ఎలిజబెత్ రాణికి ఒక రాత్రివేళ తెలియపరచబడింది.

వెంటనే బ్రిటిష్‌రాణి భారత రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణకు సందేశం పంపుతూ యిలా అన్నారు:

"ప్రధానమంత్రి మరణ వార్తవిని చాలా విచారించాను. కామన్వెల్తు నాయకత్వంలోనూ నేను భారత ప్రభుత్వానికీ, భారత ప్రజల కూ, వారి కుటుంబానికీ నా హార్దిక సానుభూతి తెలుపుతున్నాను. ప్రపంచం యావత్తు కలిగిన ఈ నష్టానికి నేనూ, నా భర్తగారూ విచారిస్తున్నాము."

ఇటలీ ప్రధాని సంతాపం

రోమ్, జనవరి 11

భారత ప్రధాని శ్రీ శాస్త్రి తాష్కంట్‌లో మరణించడం చాలా విచారకరమని ఇటలీ ప్రధాని, తాత్కాలిక విదేశాంగమంత్రి అయిన సిసోలో అల్డో మోరో అన్నారు.

శాంతి దౌత్యం నిర్వహిస్తున్న సమయంలో శ్రీ శాస్త్రి మరణించిన దుః సంతాపం తెలుపుతూ మోరో శ్రీ స్వరణ్‌సింగ్‌కు తంతి పంపేరు.

నందా - శాస్త్రి చివరి సంభాషణ

న్యూఢిల్లీ, జనవరి 11

ప్రధాని శ్రీ శాస్త్రి నిన్నరాత్రి పదకొండు గంటలప్పుడు తాష్కంట్ నుండి నందాతో ఫోనుమీద సంభాషించారు.

తాష్కంట్ ప్రకటన స్వరూపాన్ని ఆయన స్థూలంగా నందాకు తెలియజేశారు.

"మీరు యుద్ధకాలపు నాయకులేగాక, శాంతి నాయకులుగాకూడా నిరూపితులయ్యారు" అని శ్రీ నందా ఆయనను అభినందించారు.

శ్రీ శాస్త్రి మాట్లాడిన తీరునుబట్టి ఆయన చాలా ఉల్లాసంగానే వున్నట్లు నందాభావించారు. హాస్యధోరణిలో "కాబోయే మరో రోజు వుండిపోయేందుకు అనుమతిస్తారా?" అని గూడా శ్రీ శాస్త్రి నందాను అడిగారు.

శ్రీ నందా అదేమీ కుదరదనీ, ఒకటి రెండు రోజులు తప్పక విశ్రాంతి తీసుకోవాలనీ ఆయనను హెచ్చరించారు.

అసాధారణ గెజిట్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 11

ప్రధాని శాస్త్రి మృతి వార్తను యీరోజు అసాధారణ గెజిట్ రూపంలో అధికారరీత్యా ప్రకటించారు. ఈ ప్రకటనను సంతాపాన్ని సూచించే నల్లఅంచుతో ముద్రించారు. త్వరలోనే మరో అధికార ప్రకటన గూడా వెలువడుతుందని ప్రకటించారు.

భారత జాతికేగాదు ప్రపంచమానవాళికే నష్టం

శ్రీ నంబూద్రిపాద్

శ్రీ శాస్త్రి మరణవార్త మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ నంబూద్రిపాద్‌కు తెల్సిగానే, ఈ విదారకరమైన వార్త నన్ను దిగ్భ్రాంతుణ్ణి చేసింది. శాస్త్రి మరణం వ్యక్తిగతంగా నాకు నష్టం అని భావిస్తున్నాను. తాష్కంట్‌లో ఆయన నిర్వహించిన జయప్రదమైన కార్యక్రమం ఇంకా మమ్మల్నందరినీ తికమకపెట్టవలసివస్తున్న ఈ తరుణంలో ఆయన మరణించడం భారత దేశంలోని లక్షలాది ప్రజలేకాదు, ప్రపంచవ్యాప్త ప్రజలంతా మానవాళికే నష్టంగా భావిస్తారు, అనిఅన్నారు.

కామరాజ్ సంతాపం

"భారత దేశానికి అత్యంత విషాదకరమైన విషయం. ప్రధాని శాస్త్రి దేశ వ్యవహారాలను సక్రమమైన దిశలో నడుపుతున్నారు. ప్రజల విశ్వాసాన్ని చూరగొంటున్నారు. ఇటీవల భారత-పాక్ సంక్షుభిత కాలంలో దేశగౌరవ ప్రతిష్ఠలను శ్రీ శాస్త్రి ఉన్నత స్థాయికి చేర్చారు. తన తాష్కంట్ శాంతి దౌత్యాన్ని జయప్రదం చేసి వెళ్ళారనే ఆయన మరణించడం నేడు విచారకరం. ఈ పరిస్థితుల్లో ఆయన మరణం రీరిగా నష్టం చేకూర్చింది. అని శ్రీ కామరాజ్ అన్నారు.

శ్రీ కామరాజ్ నేటి సాయంత్రం 6 గంటలకు ఢిల్లీకి చేరుకున్నారు.

దేశానికి అరిష్టం

శ్రీ సంజీవరెడ్డి

శాస్త్రి మరణవార్త రీత్య దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన మరణం దేశానికి అరిష్టం కలిగిస్తుంది అని నేను భావిస్తున్నాను. గుజరాతుమంత్రి శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

బ్రహ్మానంద రెడ్డి

శాస్త్రి మరణం ఆకస్మికమైనదనీ దిగ్భ్రాంతిని, విషాదాన్ని కలిగించింది, అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శ్రీ శాస్త్రి మరణవార్త విన్నపుడు సింగాపూర్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. దేశాయ్ దీనిని అత్యంతవిచారకరమైన వార్త. దీనికి దిగ్భ్రాంతులు వచ్చాయి' అని అన్నారు.

స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ సి. రాజగోపాలాచారి 'ఈ ఆపేదనను నెల్లడించడానికి మాటలు చాలవు' అని అన్నారు.

శాస్త్రికి రాష్ట్రపతి జోహార్లు

న్యూఢిల్లీ, జనవరి 11

ప్రధాని శాస్త్రికి జోహార్లర్పిస్తూ రిపబ్లిక్ దినోత్సవంనాడు 'భారతరత్న' బిరుదునిచ్చి గౌరవించాలనిఅంకితించామనిఇస్తామనిఉన్నదని ఆయన మరణానంతరం ఇవ్వవలసి వస్తున్నదని రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేటి ఉదయం 8 గంటలప్పుడు భారత ప్రజలకు ఉద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ రాధాకృష్ణన్ ఇంకా ఇలా అన్నారు.

"శ్రీ శాస్త్రి దృఢమైన జాతీయవాది. భారత-పాక్ దేశాల మధ్య కశ్మీరాన్ని ఆంతరిమ్ చాలని శపథం చేస్తూ ఆయన తాష్కంట్‌లో కన్నుమూశారు. భారత యావద్జాతి దృఢజ్ఞాన భావంతోనిండిన సముద్రంలో మునిగిపోయింది.

దేశ చరిత్రలో అత్యంత క్లిష్ట దశలో 18 మాసాలు శ్రీ శాస్త్రి ప్రధాని పదవిని నిర్వహించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"శ్రీ శాస్త్రి హఠాన్మరణం మీ అందరిలాగే

(మిగతా 6వ పేజీలో)

"భయంకర వార్త"

స్టాక్‌హోమ్‌లో భారత రాయబారి దిగ్భ్రమ

స్టాక్‌హోమ్, జనవరి 10

స్టాక్‌హోమ్‌లో భారత రాయబారి శ్రీఖాన్ దేశ్ ఇవాన్ దౌత్య కార్యాలయంలో జరుగుతున్న విందులో వుండగా శ్రీ శాస్త్రి మరణ వార్తనిదానికొంతసేపు నమ్మలేకపోయాడు 'అది నిజమయి వుండదు. చాలా భయంకరమైన వార్త. ఒక మహాత్తర విజయం సాధించిన సమయంలో మరణం, భారతమాతకరం" అన్నాడు.

శాంతి పీఠంపై పిరిగిపోయారు

శ్రీ భీమ్‌సేన్‌సచార్ చింత

కొలంబో, జనవరి 11

భారత ప్రధాని శ్రీ శాస్త్రి మరణవార్తకు కొలంబో గ్రామ తెలియచేసింది విచారించింది.

సింహళ రేడియో శ్రీ శాస్త్రిమరణ వార్తను తెలుపుతూ ఉదయ ప్రసారాన్ని ప్రారంభించింది.

సింహళంలో భారత హైకమిషనర్ శ్రీ భీమ్‌సేన్‌సచార్ ఈ దుర్వార్తను తెలుపగలమాటలు లేవన్నారు. ఆ మహాపీఠపు అన్న శాంతి పీఠంమీద పిరిగిపోయింది.-" అన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వంచే సెలవు ప్రకటన

బొంబాయి, జనవరి 11

మహారాష్ట్ర ప్రభుత్వం నేడు సెలవు దినంగా ప్రకటించింది.

ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు పాఠశాలలు సంస్థలు, దుకాణాలు, రాష్ట్రపతులు ప్రధాని శాస్త్రి మరణానికి విచారసూచకంగా మూసివేయబడతాయి.

ప్రధాని శాస్త్రి జీవిత సంగ్రహం

1865 అక్టోబర్ 2 వ తేదీన శ్రీ శాస్త్రి తన 61 వ జన్మదినోత్సవం జరుపుకున్నారు.

1964 జూన్ 9 వ తేదీన జవాహర్ లాల్ నెహ్రూ మృతి అనంతరం ఆయన భారత ప్రధాని అయినారు.

1963లో కామరాజ్ ఎత్తుకింద ఆయన కేంద్రంలో తమ హోం మంత్రి పదవికి రాజీనామా యిచ్చారు.

ఆయన అలహాబాద్ విశ్వవిద్యాలయ వర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికైనారు.

ఆయన భారత జాతీయ కాంగ్రెసులో పలు బాధ్యతాయుత పదవులను నిర్వహించారు.

• • •

ఆయన 1904 లో అక్టోబరు 2 వ తేదీన వారణాసిలో ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు.

1911 లో విద్యాధ్యాపకుడి స్వస్థితెచ్చి గాంధీజీ అధ్యక్షతన సహాయ నిరాకరణోద్యమంలో చేరారు.

తైలిక పూర్తిచేసి కడుపేదరైన వచ్చాక, కాశీ విద్యాపీఠంలో చేరి 'శాస్త్రి' పట్టా పుచ్చుకున్నారు.

1921-1941 సంవత్సరాల మధ్య కాంగ్రెసు నిర్వహించిన ఉద్యమాలన్నింటిలోనూ ఆయన పాల్గొన్నారు.

ఆయన 8 సార్లు జైలుకు వెళ్ళారు. సుమారు 10 సంవత్సరాలు జైలు జీవితం గడిపారు.

1952 సాధారణ ఎన్నికలలో ఆయన రాజ్యసభకు ఎన్నికైనారు. నెహ్రూ మంత్రివర్గం కేంద్రంలో రవాణా, రైల్వే మంత్రిగా నియుక్తులైనారు.

1957 తరువాత వాణిజ్య మంత్రిత్వ శాఖను గూడా ఆయన నిర్వహించారు.

1962 జనరల్ ఎన్నికల తరువాత, ఆయన కేంద్ర హోంమంత్రి అయ్యారు.

ఆయన మంత్రి పదవులన్నట్లు అంతగా పట్టింపు కలిగినవారు కాదనేటందుకు ఆయన రాజకీయ జీవితంలోని పలు ఘట్టాలు తార్కాణంగావున్నవి. కాంగ్రెసు సంస్థ నిర్మాణవ్యవహారాలు చూచేటందుకు ఆయన రాయలసీమ ఉత్తరప్రదేశ్‌లో మంత్రి పదవికి స్వస్తి చెప్పారు. అరియలూర్ వద్ద రైలు దుర్ఘటనజరిగిన వెంటనే, తన హుందాతనం ప్రదర్శించుటకు ఆయన తన రైల్వే మంత్రిత్వ పదవికి తిరిగి రాజీనామాఇచ్చారు. మూడోసారి కామరాజ్ పథకంక్రింద ఆయన తమ పదవికి వదులుకున్నారు.

ఆయన కీర్తిశేషులైన నెహ్రూకు చాలా సన్నిహితులుగా పరిగణింపబడేవారు.

శ్రీ శాస్త్రి చాలా పొదుపుగా, అత్యంత ఆడంబర రహితమైన జీవితం గడిపేవారు. 942 వరకు ఆయన టీ గూడా త్రాగేవారు కాదు. రాత్రి చాలా శ్రద్ధతోచదువుకునేవారు. చాలా తెల్లవారగట్టనే లేచేవారు.

ఆయన తమ రాజకీయ జీవితకాలంలో పట్టుకున్నదైన దౌత్యవ్యవహారాలను నిర్వహించారు.

భారత పాక్ సంబంధాలలో మూడవదశను ప్రారంభించి గలమనే ఆశతో సోవియట్ యూనియన్ చొరవతో జరిగిన తాష్కంట్ శిఖరాగ్ర సభలో పాల్గొని, ఆ రాష్ట్రాన్ని ఒక ప్రమాదకరమైన కార్యక్షేత్రం కన్నుమూశారు.

స్టూడెంట్స్ అకాడమీ సానుభూతి

విజయవాడ, జనవరి 11

భారతదేశ ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మృతిపట్ల విజయవాడలో స్టూడెంట్స్ అకాడమీ అధ్యక్ష కార్యదర్శులు తమ గాఢ సంతాపం తెలియజేస్తూ నేడు వారి సంస్మరణార్థం అకాడమీ మూసివేశారు.

శ్రీ జి.వి. నారాయణరావు సంతాపం

భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఆకస్మిక మృతికి, ఆయన సతీమణి శ్రీమతి లలితా శాస్త్రికి రాష్ట్రీయసభ సమాజ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావు తమగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

శ్రీ సుధాకరరెడ్డి సంతాపం

తాష్కంట్‌లో ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ఆకస్మిక నిర్యాణంపట్ల అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సుధాకరరెడ్డి తమ గాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ వావిలాల సంతాపం

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ వావిలాల గోపాలయ్య, అంతర్జాతీయ విషయాలలో నెహ్రూ మార్గాన్ని అనుసరిస్తున్న శ్రీ శాస్త్రి మరణవార్త నాకు చాలా విచారాన్ని కలిగించింది. దేశ ప్రజలు గుండె దెబ్బతిన్నారు. యావత్ప్రపంచంలో బ్రతుకో పుండాలని తెల్పారు.



ఇటీవల భారత - పాక్ సంఘర్షణ సమయంలో భారత జాతికి ఒక త్రాడుపై నడిచిన శ్రీ శాస్త్రి

ఆంధ్రదేశం నాల్గుచెరగులా విషాదచాయలు

అన్ని పట్టణాలలో విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల మూసివేత

విజయవాడ, జనవరి 11

ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ఆకస్మిక మరణానికి విచారసూచకంగా నేడు ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు, ఇతర ప్రయివేటు కార్యాలయాలు మూసివేయబడినాయి. ప్రభుత్వ కార్యాలయాలపై జండాలను అవనతం చేశారు.

ఇప్పటికి విశాలాంధ్ర కార్యాలయానికి అందిన వార్తలనుబట్టి ఆంధ్ర దేశంలోని పెద్ద, చిన్న పట్టణాలన్నిటిలోనూ విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు పని చేయలేదు.

పెద్ద పట్టణాలలో, పనలు, సమావేశాలు, జరిపి, ప్రధాని శాస్త్రి ఆకస్మిక మరణానికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానాలు చేశారు.

కొన్ని పట్టణాలలో పూర్తిగానూ, మరి కొన్నిచోట్ల పాక్షికంగానూహర్తాళ్లు జరిగాయి.

విజయవాడలోని విద్యాలయాలు, వ్యాపారులు, ప్రధాన వ్యాపార సంస్థలు మూసివేయబడినాయి.

నిన్న సాయంత్రం తాష్కంట్ నగర జయ ప్రదమయినదన్న వార్త విన్నతర్వాత స్థానిక ప్రజలలో పెల్లుబికిన ఆనందాతిశయం తెల్లవారేసరికి ప్రధాని మరణార్త వెలువడటంతో మటుమాయమయ్యింది.

తాష్కంట్ సమావేశంలో ఇరువురు విజయం పొందిన ప్రధాని, కపటం మాత్రమైతే నయినా ఆయనకిచ్చిన విడవటం మన దురదృష్టం. ప్రధానిగా ఉన్నది కొద్దికాలమే అయినా భారతి కీర్తిప్రతిష్ఠల్ని ఆర్జించి పెట్టారు, అనే మాటలు చాలమంది నోటివెంట వినవస్తున్నాయి.

ప్రధాని మృతికి సంబంధించిన వార్తలను వినటానికి రేడియోదగ్గర జనం గుంపులు గుంపులుగా చేరుతున్నారు.

వార్తపత్రికలకు గిరాకీ బాగా పెరిగింది. స్థానిక పత్రికలన్నీ ప్రధాని మరణానికి సంబంధించిన వార్తలతో ఉదయం పూటనే ప్రత్యేక సంచికలు వేసాయి.

సంతాపసభ

విజయవాడ, జనవరి 11

కీ॥ శే॥ నెహ్రూ మరణించిన అనంతరం నన్ని తీర్చిదిద్దటంలో గణనీయమైన కృషిచేసి, భారత-పాకిస్తాన్ మధ్య శాంతిసౌహార్దాలు శక్తివంతంగా ఉండాలని కృషిచేసి, ఇరవైకు అతి మహోన్నత ప్రయత్నంలో అసువులుబాసిన ప్రధాని శ్రీ శాస్త్రికి నేడిక్కడ కమ్యూనిస్టు నాయకులు జోహార్లు అర్పించారు.

పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన వేడిక్కడ న్యూ యిండియా సెంటర్‌లో జరిగిన బహిరంగసభలో శ్రీ పొన్నం వీరరాఘవయ్య అధ్యక్షత వహించారు.

బారిస్టర్కతమైన తాష్కంట్ సమావేశాన్ని జయప్రదంకావించి స్వదేశానికి తిరిగివస్తున్న సందర్భంలో ఈ పరిణామం సంభవించడం ఎంతో విషాదకరమని, తీరని లోటని కృష్ణా జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి అన్నారు.

కీ॥ శే॥ శాస్త్రి, శ్రీ అయూబ్ ఖాన్ సంయుక్త ప్రకటనలోని అంశాలను అనుసరించడం ద్వారానే ఆయన మిగిల్చిన కర్తవ్యాన్ని మనం పరిపూర్తి చేయగలమని శ్రీ దాసరి అన్నారు.

ఆంగ్లో-అమెరికన్ పాత్రమాత్ర వాదం ప్రేరణతో పాకిస్తాన్ మనదేశంపై దురాక్రమణకు ఒడిగట్టినప్పటికీ, పాకిస్తాన్‌పై విద్వేషముతోకాక దేశ స్వాతంత్ర్య పరిరక్షణార్థం, ఆత్మరక్షణ యుద్ధాన్నిమాత్రమే కీ॥ శే॥ శాస్త్రి నడిపినదనవి, దివరకరు శాంతి వాదనే ఆయన ధ్యేయంగా పెట్టుకున్నారని నల్లగొండ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వెంకటేశ్వరరావు అన్నారు.

శ్రీ శాస్త్రి ఆకాలమరణానికి సంతాపం తెలుపుతూ బహిరంగసభకు హాజరయిన జన సమూహం రెండు నిమిషాలపాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

తాడేపల్లిగూడెం

శ్రీ శాస్త్రి మరణవార్త తెలియగానే తాడేపల్లిగూడెం బజారు, పినిమాహాలులు మూసివేయబడినాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు మూసివేశారు. ప్రభుత్వ భవనాలపై పతాకాలు అవనతంచేయబడినాయి.

రవాణా యంత్ర కార్మికుల సంతాపం

విజయవాడ, జనవరి 11

ప్రభుత్వ రవాణా, భవన నిర్మాణానికి చెందిన స్థానిక రవాణా యంత్ర కర్మాగార కార్మికులు నేటి ఉదయం శ్రీ యస్. యస్. ఆర్. శర్మ (ఎ. ఇ.) అధ్యక్షతన సభ జరిపి ప్రధాని ఆకస్మిక మరణానికి సంతాపం వ్యక్తం చేస్తూ తీర్మానించారు.

శాస్త్రి కార్య దక్షుడు, నిరాడంబరుడు, రాజనీతిజ్ఞుడు అని సభ ఆమోదించిన తీర్మానంలో ప్రకటించారు.

స్థానిక పోస్టర్, టెలిగ్రాఫ్ ఉద్యోగులు కూడా సమావేశం జరిపి ప్రధాని మరణానికి నివాళి వ్యక్తంచేస్తూ తీర్మానాలు ఆమోదించారు.

విజయవాడ జ్యూయర్స్ అండ్ జనరల్ మర్చెంట్స్ అసోసియేషన్, ఇతర సంస్థలు ప్రధాని మంత్రి మృతికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ప్రకటనలు చేశాయి.

యువజన సభల కార్యక్రమం వాయిదా

ఏలూరు, జనవరి 11

పశ్చిమ గోదావరిజిల్లా యువజన మహాసభ ఆహ్వాన సంఘం డా. జి. వాత్సరరావుగారి అధ్యక్షతన సమావేశమయి శ్రీ శాస్త్రి మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానం చేశారు.

మహాసభల మిగతా కార్యక్రమాన్ని నిలుపుదల చేస్తూ తీర్మానించారు.

యువజన మహాసభ ప్రతినిధుల సమావేశం శ్రీ జిల్లెళ్లమూడి నరసింహారావుగారి అధ్యక్షతన శ్రీ శాస్త్రి అకాలమరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానించింది. దాని కూడా మిగతా కార్యక్రమాన్ని వాయిదా వేసుకొన్నారు.

బహిరంగ సభ

జిల్లా కాంగ్రెసు, జిల్లా కమ్యూనిస్టు పార్టీల సంయుక్త ఆధ్వర్యాన వై. యం. యస్. పి హాలులో శ్రీ శాస్త్రి మృతికి సంతాపం తెలుపుతూ సానుభూతి సభ జరిపారు.

కావలి

భారత నేషనల్ ప్రెస్‌క్లబ్బు కావలి శాఖ, పట్టణ కమ్యూనిస్టుపార్టీ, తాలూకా కమ్యూనిస్టుపార్టీ, తాలూకా వ్యవసాయకార్మిక సంఘం, విశ్వోదయ మర్చెంట్సు, జనహితా భారతి ఉపాధ్యాయులు శ్రీ శాస్త్రి మృతికి సంతాపం తెలుపుతూ శ్రీయుత లంకపాటికి సంతాపం సంపించారు. జనహితా భారతిలో సంతాపసభ జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీ వట్టాలిపాటి రెడ్డి ప్రసంగించారు. 11, 12 తేదీలలో జరిగే ఆర్థ సంవత్సర పరీక్షలు రద్దుచేయబడినాయి. నగరంలో ఆఫీసులు, స్కూళ్లు మూసివేయబడినాయి. ఆఫీసుల మీద జండాలు అవనతం చేయబడినాయి.

రాజమండ్రి

శ్రీ శాస్త్రి మరణవార్త విని నగరం శోకసంతప్తమయింది. హోటళ్లు, సినిమాలు, ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణాలు మూసివేయబడినాయి. తెంపరాలు అవనతం చేయబడినాయి. ప్రజా సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ ఎ. వి. నాగేశ్వరరావు, కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ విట్టారి ప్రభాకరరావు, జనసంఘ నాయకులు శ్రీ ఎస్.ఎస్. వెంకటరామయ్య, శ్రీ అద్దేపల్లి వేణుగోపాలరావు శాస్త్రి మరణానికి సంతాపం ప్రకటించారు. పదకొండవ తేదీన ఆఫీసర్ అసోసియేషన్ ఆధ్వర్యాన సంతాపసభ జరుగుతుంది.

లాల్ బహదూర్ అంతిమ యాత్ర

12 వ తేదీ ఉదయం

10 గంటలకు ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 11

జవహర్‌లాల్ నెహ్రూ సమాధి సమీపంలో 'శాంతివనం' ఉత్తరభాగంలో, లాల్‌బహదూర్ శాస్త్రి దహనక్రియ రాజలాంఛనాలతో 12 వ తేదీన జరుగుతుంది. శ్రీ శాస్త్రి అంతిమయాత్ర ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది.

అంతిమ యాత్రకు బ్రిగేడియర్ జగజీత్ సింగ్ ముందుంటారు. ఆయనవెనుక రాజస్థాన్ రైఫిల్స్, డోగ్రా సైనిక దళాల బాండు వాయిస్తూ కాలు దువుతాయి.

ప్రధానిగారివెంట శవపేటిక ప్రధాన శకటంపైనుంచి వుంటాయి. ప్రధాని గారి పార్థివ శరీరం పక్కన ఆయన కుటుంబ సభ్యులు తమ గౌరవ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కూచుంటారు. ప్రధాని నివాస గృహం నుండి ఇక్కడకు వస్తారు.

జపాన్ పాలకపార్టీ నాయకులూ, పార్టీ పెద్దలూ మాజీ స్పీకరూ అయిన శ్రీ హాన్ పూనాలు శ్రీ శాస్త్రి అంత్యక్రియలలో పాల్గొంటారు. ఆయన రేపు ఢిల్లీకి వస్తారు.

జపాన్ పాలకపార్టీ నాయకులూ, పార్టీ పెద్దలూ మాజీ స్పీకరూ అయిన శ్రీ హాన్ పూనాలు శ్రీ శాస్త్రి అంత్యక్రియలలో పాల్గొంటారని జపాన్ ప్రధాని సాటో ప్రకటించారు.

బ్రిడ్జ్‌లో మాజీ జపాను నాయకులు కిషి, సుకొందు విదేశాంగ శాఖోద్యోగులు అనుసరిస్తారు.

భారతదేశంలో జపాను రాయబారి ఇషిగామి వారితో కలుస్తారు.

పూనాలు జపాను ప్రధాని సాటో నుండి కాస్త్రిక ప్రధాని శ్రీ నందాకు ఒక లేఖ తెస్తున్నారు.

సింగపూర్ ప్రభుత్వం తరపున శ్రీ శాస్త్రి భౌతికదేహానికి ఘనంగా పుష్పమాలలు వేసి నివాళి అర్పించింది. తర్వాత అధికారిక వర్గాలు ప్రధాని శాస్త్రి సంతాపానికి సానుభూతి తెలియచేస్తూ, తీర్మానించాయి. సభకు శ్రీ బండి జగన్నాథం గారు అధ్యక్షత వహించారు. సభలో కాంగ్రెస్, కమ్యూనిస్టు, సోషలిస్టు నాయకులు తదితర ప్రముఖులు ఉపన్యసించారు.

కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి నివాళి

న్యూఢిల్లీ, జనవరి 11.

తాష్కంట్ శిఖరాగ్రసభ జయప్రదమైన దన్న వార్త అందిన కొద్దిగంటలలో, నభ విజయం కావడానికి ఎంతో కృషిచేసిన భారత ప్రధాని శాస్త్రి అస్తమించారన్న వార్త తమకు దిగ్భ్రాంతిని కలిగించిందని ఇక్కడకొద్దిరోజులుగా సమావేశ మౌతున్న భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి ప్రకటించింది. శ్రీ శాస్త్రి అకస్మిక మరణానికి సంతాపం తెలియజేసింది.

ఆయన మరణం యావజ్జాతికి దిగ్భ్రాంతి కలిగించి, దేశాన్ని విషాద సముద్రంలో ముంచివేసిందని జాతీయ సమితి ప్రకటనలో చెప్పారు. అందులో ఇంకా ఇలా వుంది.

"భారత-పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తత తగ్గింది, ఉభయ దేశాల వివాదాలు శాంతియుత పద్ధతులలో పరిష్కరించుకోవడానికి దారితీసిన తాష్కంట్ ప్రకటనపై సంతకాలు జరగడం భారత ప్రజల ప్రయోజనాలకోసం ఆయన సాధించిన మహత్తరమైన తుది కార్యం. ఇందుకు ఆయన ప్రజల ప్రజల మన్ననలందుకొన్నారు."

యుద్ధమూ - శాంతి రెండిటికి విజేత

కేరళ కమ్యూనిస్టు సమితి సంతాప ప్రకటన

తిరువనంతపురం, జనవరి 11

